కొనసాగుతున్న నిరవదిక సమ్మె

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 13 : కేజీబీవీ, సీఆర్పీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లను విద్యాశాఖలో విలీనం చేసి వారికి కనీస వేతన సదుపాయం కల్పించాలని పాతకలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పదహారేండ్లుగా కేజీబీవీ, ఎమ్మార్సీలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తూ శ్రమ దో పిడికి గురవుతున్నామని, ఉద్యోగభద్రత లేదని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరి అన్నిరకాల సెలవులు, ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

చారకొండ, డిసెంబర్ 13 : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో మండలంలోని జూపల్లికి చెందిన లబ్ధిదారులు పార్వతమ్మ, కలమ్మ, సుగుణమ్మ, సాలెమ్మలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కల్యాణలక్ష్మి పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రమణారావు

మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, రమణారావు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 13 : నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. చైర్మన్‌గా పెద్దముద్దునూర్ మాజీ ఎంపీటీసీ రమణారావు, వైస్ చైర్మన్‌గా గోపాసు చిన్న జంగయ్యలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా రాజేందర్‌రెడ్డి, మాధవుడు, వాల్యనాయక్, వెంకటయ్య, మహ్మద్‌నసీర్, ఉజ్వల్, రాజశేఖర్, శ్రీరాములు, భార్గవి, తిరుపతయ్య, హకీం లక్ష్మీకళ, సుహాసిని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ఎస్టీ వసతిగృహంలో వంటలను పరిశీలిస్తున్న ఆర్డీవో మాధవి

అమ్రాబాద్, డిసెంబర్ 13 : నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆర్డీవో మాధవి అన్నారు. శుక్రవారం పదరలో ఎస్టీ వసతి గృహాన్ని తనిఖీ చేసి వంటశాల, భోజనాన్ని పరిశీలించారు. మరుగుదొడ్లు, డార్మెటరిగదులు, భోజనశాల, సరుకులను పరిశీలించి తగుసూచనలను చేశా రు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురేశ్‌బాబు, వార్డెన్ తిరుపతమ్మ, డీటీభీష్మనాయక్, ఆర్ఐ శేఖర్, బీసీ జిల్లాఅధ్యక్షుడు అనిల్ పాల్గొన్నారు.

నేడు సీపీఎం మహాసభ

అచ్చంపేట, డిసెంబర్ 13 : సీపీఎం జిల్లా మహాసభ శనివారం పట్టణంలోని ప్రగతి కళాశాల ఎదుట ప్రాంగణంలో సభ నిర్వహించనున్నట్లు ఆపార్టీ జిల్లా నాయకులు దేశ్యానాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సభకు ముఖ్యఅతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఇతర నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి ప్రదర్శన ప్రారంభమై సభా ప్రాంగణానికి చేరుకుంటుందని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, డిసెంబర్ 13 : మండలంలోని బొమ్మరాపల్లికి చెందిన ముంగి నాగేశ్‌గౌడ్ కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ గాంధీ దవాఖానలో చికిత్స పొందాడు. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు చెందాలు వేసుకొని రూ.37వేలను శుక్రవారం నాగేశ్‌గౌడ్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, వాటం ఆంజనేయులు, వెంకటేశ్, సత్యానారాయణ యాదవ్, అంజి, చంద్రకాంత్, శ్రీకాంత్ పాల్గొనన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, NISAR ALI S/o KHASIM ALI, R/o 3-2-61, Veerannapet, Mahabubnagar-509001, TG, hereby affirm that I, have changed my name from NISAR ALI S/o KHASIM ALI (Old name) to MOHAMMED NISAR ALI S/o KHASIM ALI (new name).

NT- MBNR

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.

NT-338978-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గ్రూప్-2 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

- కలెక్టర్ బదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 13 : ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షలను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దేవసహాయం, రీజినల్ కోఆర్డినేటర్ మధుసూదన్‌శర్మ, డీఎస్పీ శ్రీనివాసులుతో కలిసి గ్రూప్-2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై సూపరింటెండెంట్లు, ఐడెంటీఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్‌స్క్వాడ్స్, డిపార్ట్‌మెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 9,731 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వందశాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది తప్ప మరెవరినీ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాలకు మూడు కిలోమీటర్ల పరిధిలో జిరాక్స్ సెంబర్లను మూసి ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.

అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9392577336 నెంబర్‌ను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీబస్టాండులో గుర్తుతెలియని చిన్నారి

గుర్తు తెలియని చిన్నారి

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 13 : గుర్తుతెలియని చిన్నారి ఆర్టీసీ బస్టాండ్ కనిపించిన ఘటనా శుక్రవారం చోటుచేసుకున్నది. స్థానికులు, ప్రయాణికుల వివరాల మేరకు.. అచ్చంపేట పట్టణంలోని ఆర్టీ సీ బస్టాండు ఆవరణలో గుర్తుతెలియని చిన్నారి కనిపించిందని, అమ్మాయిని వివరాలు అడుగగా తనపేరు, తల్లిదండ్రుల పేర్లు చెబుతున్నదని, ఊరుపేరు అడిగిన చెప్పడం లేదని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే కానిస్టేబుల్ రాందాస్ ఆ చిన్నారి ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎవరైనా ఈ అ మ్మాయిని గుర్తిస్తే అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కి సంప్రదించాలని పోలీసులు సూచించారు.

తప్పిపోయి ఏడాదైనా లభించని ఆచూకి

- భర్తరాకకోసం ఎదురుచూస్తున్న భార్య, పిల్లలు

రామచంద్రం

అచ్చంపేట, డిసెంబర్ 13 : ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లికి చెందిన కుంద రామచంద్రం (45) తప్పిపోయి ఏడాదిగడిచినా తిరిగి రాకపోవడంతో భర్త ఆచూకికోసం భార్య, తండ్రికోసం పిల్లలు ఎదురుచూస్తున్నారు. రామచంద్రంకు భార్య, ఇద్దరుపిల్లలు ఉన్నారు. వ్యవసాయ కూలీపనులు చేసి జీవనం సాగిస్తుండేవారు. అయితే గతఏడాది నవంబర్ 26న కుమారుడికి గువ్వలోనిపల్లి సమీపంలో బైక్ ప్రమాదం జరిగి గాయపడ్డారు. విషయం తెలుసుకొని తల్లిదండ్రులు గాయపడిన కుమారుడిని అచ్చంపేట దవాఖానకు తీసుకొచ్చారు. ఇంతలోనే బాగానేఉన్నా రామచంద్రం కొన్నిగంటలు అయ్యాక కనిపించలేదు. కుమారుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఆం దోళన చెందిన రామచంద్రం ఉన్నట్టుండి షాక్‌కు గురై కనిపించకుండా పోవడానికి కారణమై ఉండొచ్చని కుటుంబసభ్యులు భావించారు. కొన్నిరోజులు, నెలలైన తిరిగి వస్తాడని అనుకున్నారు. కాని రాకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసు లు కూడా వెతికారు. ఇప్పటివరకు ఆచూకి లభించలేదు. ఎవరికైనా కనిపిస్తే తెలియజేయాలని కోరుతున్నారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్
యువకుడి మృతి, మరో ఇద్దరికి గాయాలు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 13 : బైక్‌పై నుంచి పడి యువకుడు మృతిచెందిన సంఘటన తెలకపల్లి మండలంలో చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి ఎస్సై నరేశ్ కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని బడంగ్‌పేటలో ఉంటున్న ఆంజనేయులు, ప్రభుదేవ, అఖిల్ ముగ్గురు స్నేహితులు. గురువారం రాత్రి తెలకపల్లి మండలం గోలగుండానికి చెందిన ఆంజనేయులు తమ్ముడి పుట్టినరోజు వేడుకలకు బైక్‌పై వస్తూ కమ్మరెడ్డిపల్లి మూలమలుపువద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ప్రభుదేవా(18) అక్కడికక్కడే మృతిచెందగా, ఆంజనేయులు, అఖిల్‌కు గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి చిన్న గురువయ్య శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి దృశ్యం : కేసు నమోదు

తిమ్మాజిపేట, డిసెంబర్ 13 : తిమ్మాజిపేట మండలం ఆవంచలో వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నర్సింహ(35) లారీడ్రైవర్‌గా పనిచేస్తుండగా, ఈ నెల1వ తేదీన రాత్రి డ్రైవింగ్ పనిపై వెళ్తున్నానని భార్యకు చెప్పి వెళ్లిరాలేదు. మరుసటిరోజు కర్నూల్‌లో ఉన్నట్లు ఫోన్ మాట్లాడాక సాయం త్రం నుంచి ఫోన్ చేస్తే స్విచ్‌ఆఫ్ వచ్చింది. అప్పటి నుంచి ఫోన్ కలువకపోవడం, వెతికినా జాడలేకపోవడంతో శుక్రవారం నర్సింహ భార్య లత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

తిమ్మాజిపేట, డిసెంబర్ 13 : మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన జావిద్ (20) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గురువారం రాత్రి జావిద్ కుటుంబ సభ్యులతో గొడవపడి శుక్రవారం ఉదయం వ్యవసాయ పొలానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. అటుగా వెళ్తున్న వారు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి నాగర్‌కర్నల్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు.

వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వజ్రోత్సవ వేడుకలు

బిజినేపల్లి, డిసెంబర్ 13 : ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం వజ్రోత్సవాలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వ్యవసాయానికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు రైతులకు అందాలనే ఉద్దేశంతో పరిశోధనా కేంద్రాలు, కళాశాలలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పంటలు వేసేక్రమంలో శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. పంట వేసిననాటి నుంచి కోత దశవరకు సస్యరక్షణ చర్యలు, చీడపీడల నివారణ వంటి అంశాలను తెలుసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కొత్తవంగడాల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. అంతకుముందు క్షేత్రంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఆర్ వెంకటయ్య, వాణిశ్రీ, పుష్పావతి, శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జోసెఫ్, వెంకటరమణ, సురేందర్‌రాజు, భరత్ భూషణ్, లక్ష్మణ్, సుధాకర్, కల్యాణి, పద్మజ, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

సైన్స్‌ఫేయిర్‌లో రాష్ట్రస్థాయికి విద్యార్థులు

జిల్లా విద్యాధికారితో ప్రశంసాపత్రం అందుకుంటున్న నందిని

అచ్చంపేట/ అచ్చంపేట టౌన్, డిసెంబర్ 13 : పట్టణంలోని సాయినగర్ ప్రభుత్వ ఉన్న త పాఠశాల విద్యార్థులు జిల్లాబా లస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించిన ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపికైందని ఇన్‌చార్జి ఎంఈవో, పాఠశాల జీహెచ్ఎం జీవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో అచ్చంపేట పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానంలో నిలిచారు. జిల్లా నలుమూలల నుంచి ప్రదర్శనలు రాక అందులో అచ్చంపేట పాఠశాల విద్యార్థులు కొత్త టెక్నాలజితో తయారు చేసిన మెడికల్ రిమాండర్ ఫర్ ఓల్డ్ ఉమేన్ కినే కిట్ ఆకట్టుకుంది. గత ఏడాది కూడా సాయినగర్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపా రు. విద్యార్థులు, ఉపాధ్యాయులను ఎంఈవో అభినందించారు. ఆక్స్‌ఫర్డ్ మోడల్ స్కూల్‌లో 8వతరగతి చదువుతున్న కె.సోనియా త్రీడి, టూడి బొమ్మలను గణితం లాజిక్ మ్యాజిక్ ప్రదర్శనకు మొదటిబహుమతి సాధిం చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 13 : బాల వైజ్ఞానికలో ప్రదర్శన ఇచ్చి ఆర్‌సీ తండాలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థినీ నందిని రాష్ట్రస్థాయికి ఎంపికైంది. మల్టీపర్పస్ డిస్పెన్సర్ ఫర్ స్కూల్ చిల్డ్రన్ అనే ప్రాజెక్ట్‌లో ఇచ్చిన పదర్శనకు రాష్ట్ర స్థాయికి ఎంపికకావడంపై జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్‌కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థిని ఎంఈవో సత్యనారాయణశెట్టి, హెచ్ఎం సుధీర్ అభినందించారు.

17నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 13 : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి పోటీలను 17నుంచి 20వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటా

వెల్దండ, డిసెంబర్ 13 : జర్నలిస్టు శ్రీరాములు కుటుంబానికి అండగా ఉంటానని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రాచూర్‌కు చెందిన శ్రీరాములు(40) అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం రాచూర్‌లో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కశిరెడ్డి, పీసీబీ మెంబర్ బాలాజీసింగ్ పరామర్శించారు.

సబ్‌స్టేషన్‌కు స్థలపరిశీలన

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 13 : మండలంలోని సింగారం గ్రామానికి మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ స్థలసేకరణను శుక్రవారం తాసీల్దార్ చంద్రశేఖర్, గ్రామస్తులతో కలిసి పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి రైతు బాల్‌నారాయణ తన వ్యవసాయ భూమిని 18 గుంటలు ప్రభుత్వానికి అందజేశారన్నారు. ఈ సందర్భంగా నిర్మాణానికి త్వరితగతిన పూర్తి చేయాలని తాసీల్దార్ అధికారులు సూచించారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లసర్వే

పెద్దకొత్తపల్లి : గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 13 : మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లసర్వే శుక్రవారం కూడా కొనసాగింది. ప్రజాపాలనలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ఇంటికెళ్లి వివరాలను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసుకున్నారు. గురువారం కలెక్టర్ సంతోష్ పర్యటించడంతో ఇండ్లసర్వేలో వేగం పెరిగింది. ఎంపీడీవో నాగేంద్రంతో పాటు, తాసీల్దార్ మోహన్, డీటీ రమేశ్‌నాయక్‌లు కార్యాలయం సిబ్బంది తది తరులు పర్యవేక్షించారు.

చారకొండలో..

చారకొండ, డిసెంబర్ 13 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చారకొండ, శాంతిగూడెం, మర్రిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేశ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవమానించిన ప్రభుత్వం

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 13 : లగచర్ల రైతు హీర్యానాయక్ అనారోగ్యానికి గురవ్వడంతో చేతులకు బేడీలు వేసి గొలుసులతో సంగారెడ్డి దవాఖానకు కు తీసుకొనిపోవడాన్ని బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాస్ ఖండించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఉన్న బేడీలు వేయడం అంటే రైతులను అవమానించినట్లేనన్నారు. కాంగ్రెస్ రైతులకు రక్షణ లేకుండాపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చెంచులకు జీవనోపాధి కల్పించాలి

వినతిపత్రాన్ని అందజేస్తున్న మల్లేశ్

కొల్లాపూర్, డిసెంబర్ 13 : నియోజకవర్గంలోని నల్లమలలో నివసించే చెంచులకు జీవనోపాధి కల్పించాలని శుక్రవారం హైదరాబాద్‌లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్యనాయక్‌ను కలసి చెంచులు విజ్ఞప్తి చేశారు. చేపలవేట జీవన ఆధారంగా ఉన్న అమరగిరిలోని 37 చెంచు కుటుంబాలకు ఒక కుటుంబానికి 30కేజీల వలలు, ఒక పుట్టి చొప్పున ఇవ్వాలన్నారు. అలాగే జీవనోపాధిని మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో అమరగిరి మాజీఉపసర్పంచ్ మల్లేశ్, చెంచు సంఘం నాయకులు ఉన్నారు.

అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 13 : జిల్లాలో ఉపాధ్యాయులు అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కొంతమంది ఉపాధ్యాయులు తమకు కేటాయించిన పాఠశాలలో

డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విధులు నిర్వహించకుండా డిప్యూటేషన్ పేరుతో తమకు అనుకూలమైన పాఠశాలకు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారని, దాని వల్ల విద్యార్థులకు ఎంతోనష్టం వాటిల్లుతుందన్నారు. అలాగే మూతపడిన పాఠశాలలను తిరిగి ఓపెన్ చేయాలని, నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిని తొలగించాలని ఈ సందర్భంగా వారన్నారు.

రేపు ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 13 : ఈ నెల 15వ తేదీన ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్లో ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం-2024ను ప్రముఖ కవి, విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్యకు ప్రదానం చేయనున్నట్లు పురస్కార కమిటీ నిర్వాహకులు తెలిపారు. అవార్డుతోపాటు రూ.20వేల నగదు, మెమొంటో, ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. దళిత సాహిత్యంలో కవిగా విమర్శకుడిగా కవిత్వ నిర్మాణం పద్ధతులతో కొత్త కవులతో కవిత్వం రాయిస్తూ కవులను తయారు చేసిన కవిత్వం వారధిగా ఉన్న గుంటూరు లక్ష్మీనరసయ్యది సాహిత్యంలో ప్రత్యేకమైన పాత్ర అన్నారు. కార్యక్రమానికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు, కవి యాకుబ్, ప్రధాన వక్తగా ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాక అధ్యక్షులు కోయి కోటేశ్వర్‌రావు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్మారక కమిటీ అధ్యక్షుడు కాశన్న కోరారు. కార్యక్రమంలో నెలపొడుపు అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, గౌరవ అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి వహీద్‌ఖాన్, కందనూలు కళా సేవా సమితి సత్యం, వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు దినకర్ తదితరులు పాల్గొన్నారు.

తర్నికల్‌లో వైద్య శిబిరం

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 13 : కల్వకుర్తి మండలం తర్నికల్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎన్నమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు హరికాంత్‌రెడ్డి, మానసరెడ్డి, శ్రీనివాసులు, ముఖీబ్, శ్రీను, సురేశ్‌గౌడ్, సత్యనారాయణ, పెంటయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి..

వెల్దండ, డిసెంబర్ 13 : మండలంలోని రాఘాయిపల్లిలో లక్ష్మమ్మ మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా వెల్దండ సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రావు కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఎర్రపల్లి మాజీ సర్పంచ్ ద్వారా రూ.10వేలను మృతురాలి కుమారుడు కొండల్‌కు అందజేశారు.

ఉత్కంఠ భరితంగా సీఎంకప్ పోటీలు

తిమ్మాజిపేట, డిసెంబర్ 13 : మండలకేంద్రంలో శుక్రవారం సీఎంకప్ పోటీలు జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. డివిజన్‌స్థాయి క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, తాసీల్దార్ రామకృష్ణయ్య, ఎంఈవో సత్యనారాయణశెట్టి పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై కో క్రియేషన్ వర్క్‌షాప్

హెచ్ఐవీ వర్క్‌షాపుపై చర్చిస్తున్న క్లస్టర్ ప్రొగ్రామ్ అధికారులు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 13 : కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రొగ్రామ